

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 328 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 25, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# నింగిలో కలిసిన నిండు ప్రాణాలు !





- అతివేగం ప్రమాదాలకు దారితీస్తుంది
- ప్రైవేట్ వాహనాల స్పీడుకు హద్దులు లేవు
- బంగారంలాంటి ప్రాణాలను బలిగొన్నారు
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- ప్రమాదంపై నిపుణుల కమిటీతో విచారిస్తున్న ఆంధ్ర ప్రభుత్వం
- డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కర్నూల్లో జరిగిన బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాలను కన్నీరు పెట్టించిందని డాక్టర్ బరిగెల శివ తన బాధ వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదకరమైన సంఘటనలు జరగడానికి రోడ్ సేఫ్టీ లేకపోవడమే ప్రధాన కారణం అన్నారు. మితిమీరిన వాహనాలు పెరిగిపోతుండడంతో ప్రైవేట్ వాహ నాలన్నీ రాత్రుల పూట ప్రయాణాలు కొనసాగిస్తుండడం ప్రమాదాలు ఎక్కువగా సంభవించడానికి కారణాలవుతున్నాయన్నారు. ప్రమాదం జరిగిన సంఘటనను జ్ఞాపకం చేసుకుంటే ఎంతో వేదన కలుగుతుందని మృతుల కుటుంబాల

- మిగతా 2లో..

## చిన్నారి పుట్టినరోజు సమానతా విలువలతో ఘన వేడుక

**కరీంనగర్ జై భీమ్ న్యూస్ :**

కరీంనగర్ జిల్లా చొప్పదండి గ్రామంలో చిన్నారు విద్యా రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు అపూర్వంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు మాత్రమే కాకుండా గ్రామస్తులందరూ హర్షాతిరేకంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. బరిగెల శివకు (జై భీమ్ టీవీ చైర్మన్) శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమానత్వం, విద్యా వెలుగు, పిల్లల భవిష్యత్తు పై ఆయన చేసిన ప్రేరణాత్మక సందేశం అక్కడ ఉన్న వారిలో ఉత్సాహాన్ని నింపింది. "పిల్లల చిరునవ్వు వెనుకే దేశ భవిష్యత్తు ఉంది సమాజం ఎదగాలంటే ప్రతి చిన్నారి విద్యావంతుడు కావాలి" అంటూ డా. బరిగెల శివ స్పష్టం చేశారు. పిల్లల కేరింతలతో, కుటుంబ సభ్యుల ఆతిథ్యంతో, ప్రేమతో సాగిన వేడుకలో ప్రతి ఒక్కరికి సామాజిక బంధం బౌద్ధ విలువల స్ఫూర్తి ప్రతిఫలించింది. జై భీమ్ టీవీ విలువలు చెప్పే వేడుక సమానతా భావం కలిగించే స్ఫూర్తిదాయక సందర్భం.












## పాలసీదారుల నమ్మకానికి ప్రతీకగా రూ.1 కోటి క్లెయిమ్ చెల్లింపు

- టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్

3

## క్రూరమైన భూ కబ్జా!



- ఎస్సై నిర్వాహకంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టాదారులు
- క్రిమినల్ ఆలోచనలతో కబ్జాలు చేస్తున్నారు
- నిజమైన భూ హక్కుదారులపై కేసులు కట్టడం విచిత్రంగా ఉంది
- బత్తిని శ్రీనివాస్ రావు చేస్తున్న కబ్జా భూమిపై విచారణ ఉన్నట్టా లేనట్టా
- ఇంత జరుగుతున్న కబ్జా మాత్రం ఆపడంలేదు
- ఎస్సై బొజ్జ రవీందర్ అండతో కబ్జా సునాయాసం అవుతుంది
- పోలీస్ పరువు కన్నా భూకబ్జాకే ప్రాధాన్యత పెరుగుతుంది

4

# నింగిలో కలిసిన నిండు ప్రాణాలు

మొదటి పేజీ తరువాయి






















ప్రాణ గోషను ఎవ్వరం పూడ్చలేమని అన్నారు.ప్రమాదం జరగడానికి ప్రధాన కారణాలను సాంకేతిక నిపుణులు విచారిస్తుండగా అనేక విషయాలు వెలుగులోనికి వస్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా వాహనం బస్సు కిందకు వెళ్లడంతో పాటు బైకు పెట్రోల్ ట్యాంక్ రోడ్డుపై బలవంతంగా లాక్కెళ్ళడంతో పెట్రోల్ ట్యాంక్ లీక్ ఏర్పడి బస్సు ఇందనంకు బైక్ పెట్రోల్ తాకడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి బస్సు కాలిపోవడం జరిగిందన్నారు.అర్ధరాత్రి కావడంతో ఒక్కసారిగా చెరడేగిన మంటలకు ప్రయాణికులు ఉన్న పాటుగా గుర్తించకపోవడం ఒక్కసారిగా వేడి తాగడంతో బయటకు రాలేకపోవడంతో మంటల్లో ఖాళీ మరణించారన్నారు.పలువురు ప్రధాన రాజకీయ నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని వాళ్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బస్సు కాలిపోవడంపై సమగ్ర విచారణ చేపడుతున్నామంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హోం మంత్రి అనిత ఆదేశించడంతోపాటు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించడంతోపాటు ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించడం విశేషం అన్నారు.ఉమ్మడి రాష్ట్రాలలో ప్రైవేట్ ట్రావెల్స్ విపరీతంగా పెరిగిపోతుండడం లెక్కలేనన్ని వాహనాలు రోడ్డుపై ప్రయాణిస్తుండడం మితిమీరిన రద్దీతో కిక్కిరిసిన వాహనాలతో రోడ్లు నిండిపోతుండడం ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయని తెలిపారు.ప్రైవేట్ వాహనాలకు సంబంధించిన రోడ్ సేఫ్టీ నియమాలను పకడ్బందీగా అమలుపరచాలని ప్రభుత్వాలను కోరారు.ఇప్పటికే పలు రాష్ట్రాల్లో విపరీతమైన రోడ్డు యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వాటన్నింటిని నియంత్రించడం కోసం ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నప్పటికిని వాహనదారులు వేగంగా ప్రయాణిస్తూ ప్రభుత్వ నియమాలను పాటించకుండా రోడ్లపై ఇతర వాహనదారులకు విపరీతమైన ఆటంకాలు కలిగిస్తున్నారని తెలిపారు.39 మంది బస్సులో ప్రయాణిస్తుండగా ఇప్పటివరకు అందిన విశ్వాసనీయ సమాచారం ప్రకారం ఇప్పటివరకు 20 మంది మరణించారని మిగతా వాళ్ళు వైద్య చికిత్స పొందుతున్నారని తెలిపారు.డబ్బు సంపాదించాలని ఆశతో ప్రైవేట్ ట్రావెల్స్ ఏర్పాటు చేస్తుండడం రాత్రుల వేల వాహనాలను అధికమైన వేగంతో నడుపుతుండడం ఎవరు గమనించడం లేదని వేగాలు పెంచుతుండడం ప్రమాదాలను తెచ్చిపెడుతున్నాయన్నారు.వాటితోపాటు లెక్కలేనన్ని వాహనాలు(లారీలు,టిప్పర్లు)అధిక బరువుతో కూడిన సామాగ్రిని మోసుకెళ్తూ ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రాలకు దిగుమతులైతేనేమి తెలంగాణ రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతులైతేనే నేమి చేస్తున్న సందర్భాల్లో రాత్రంతా రోడ్లపై వాహనాలను నిలుపుదల చేస్తుండడం వందల సంఖ్యలో వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపై నిలువరిస్తుండడంతో పెను ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ప్రధానంగా లారీలు ఎక్కువగా ఓవర్ లోడ్స్ తో ప్రయాణిస్తుండడం డ్రైవర్లు మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతుండడం ప్రమాదాలను కొనితెచ్చిపెడుతుందన్నారు.సాధారణంగా వాహనాలను నడుపుతున్నప్పటికీ అనుకోని విధంగా యాక్సిడెంట్ జరుగుతుండగా నియమాలు పాటించకుండా వాహనాలు నడిపినట్లైతే ఏ విధమైనటువంటి పరిస్థితులు జరుగుతున్నాయో ఇలాంటి ప్రమాదాలు సంభవించినప్పుడు స్పష్టంగా వెలుగులోనికి వస్తున్నాయన్నారు.సమాధానం సంభవిస్తున్నప్పుడు మాత్రమే ప్రజలను అప్రమత్తం చేయడం సమస్యలను విచారిస్తుండడం ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటామని ఆదేశిస్తుండడం షరామాములుగా జరుగుతున్నప్పటికిని ఇరు రాష్ట్రాల రవాణా సౌకర్యాలపై మీరు రాష్ట్రాల రోడ్ సేఫ్టీ విధానాలపై ప్రజలను ప్రయాణికులను వాహనదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తే తప్ప ఇలాంటి పెద్దపెద్ద ప్రమాదాలను నిలువరించలేమన్నారు.అనుకోని విధంగా జరుగుతున్న పెను ప్రమాదాలను నియంత్రించడం కోసం ప్రభుత్వాలు మాత్రమే చర్యలు చేపట్టగలవని అలాంటి చర్యలు చేపట్టడం కోసం ప్రైవేట్ ట్రావెల్స్ వాహన యజమానులతో రవాణా శాఖ మంత్రులు రవాణాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ కట్టుదిట్టమైన భద్రత వలయంలో ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలు నడిపించబడుటకు కట్టుదిట్టమైన ప్రణాళికలను అమలుపరుచాలని అన్నారు.కొన్ని వందల కుటుంబాలు వేల కుటుంబాలు లక్షల కుటుంబాలు దేశవ్యాప్తంగా ప్రమాదాలకు గురవుతూ దిక్కుతోచని పరిస్థితిలో కుటుంబాలన్ని ఆగమవుతున్నాయన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆర్.డి.ఓ సుమ



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ఆర్‌డిఓగా పదవి బాధ్యతలు చేపట్టిన టి.సుమా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్ డి ఓ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరంగల్ ఆర్ డి ఓ గా నియమితులైన సుమా గతంలో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజెషన్) గా సేవలు అందించారు.

# డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం



**వరంగల్ జై భీమ్ న్యూస్**

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంలో పరిపూర్ణులను చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అనే కొత్త పాఠ్యాంశానికి శ్రీకారం చుడుతుంది. ఇందులో భాగంగా 6 నుండి 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఇది ప్రవేశపెట్టనుంది. ఈ పాఠ్యాంశాలను సమర్థవంతంగా బోధించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో శుక్రవారం రోజున ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ అనే అంశంపై 6 నుండి 9వ తరగతిలో బోధించే స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు మరియు సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాదులో శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక డిజిటల్ బోధనా పద్ధతుల పట్ల అవగాహన పెంచుకొని పిల్లల్లో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం అందించిన డిజిటల్ పుస్తకాలపై పిల్లలకు షెడ్యూల్ ప్రకారం అభ్యాసాలను ప్రాక్టీస్ చేపించి అవగాహన కల్పించాలని అన్నారు. అక్కడ మీకు మానిటరింగ్ అధికారి సుజన్ తేజ మాట్లాడుతూ డిజైన్ థింకింగ్, డిజిటల్ సిటిజెన్ షిప్ వంటి అంశాలపై అవగాహన పెంచుకొని సాంకేతిక అంశాలను వినియోగించే సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పిల్లలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు కానకాడమీ ఫిజిక్స్ వాలా సాధనాలలో రిజిస్టర్ చేసుకొని పిల్లలు స్వతహాగా ప్రాక్టీస్ చేసేలాగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులందరూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లు గా పూల శ్రీనివాస్, అనుపమ శ్రీనివాస్ ,వెంకన్న వ్యవహరించారు.

# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృథా కావు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**





పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృథా కావని, వారి త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్, స్థానిక పోలీస్ స్టేషన్లు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్వయంగా రక్తదానం చేసి ఉదాహరణ చూపించారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా అభినందించిన కమిషనర్ వారికి పండ్లు, సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల్లోనూ ఎల్లప్పుడూ ముందుంటారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంది. రక్తదానం వల్ల ఎలాంటి హానీ ఉండదన్న అవగాహన ప్రతి ఒక్కరిలో ఉండాలి అని అన్నారు. పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి, ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇ.వి. శ్రీనివాస్ రావు, రమణ రెడ్డి, పోలీస్ యూనిట్ వైద్యులు, పరిపాలన, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలసీదారుల నమ్మకానికి ప్రతీకగా రూ.1 కోటి క్లెయిమ్ చెల్లింపు











- టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్

**ఆదిలాబాద్, (జై భీమ్ న్యూస్)**

పాలసీదారుల పట్ల నిబద్ధత, విశ్వసనీయతకు ప్రతీకగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ మరొక స్ఫూర్తిదాయక ఉదాహరణను నిలబెట్టింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన రాథోడ్ నర్సింగ్ నాయక్ గారి కుటుంబానికి సంస్థ రూ.1 కోటి రూపాయల క్లెయిమ్ మొత్తాన్ని చెల్లించింది. రాథోడ్ నర్సింగ్ నాయక్ 2021లో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో వార్షిక రూ.54,000 ప్రీమియంతో రూ.1 కోటి టర్మ్ పాలసీ తీసుకున్నారు. దురదృష్టవశాత్తు, 2025 ఆగస్టు 1న హార్ట్‌స్ట్రోక్ కారణంగా ఆయన మృతిచెందారు.పాలసీ ప్రకారం,ఆయన నామినీ అయిన సంధ్యారాణి చౌహాన్ గారికి ఈరోజు రూ.1 కోటి క్లెయిమ్ చెక్కును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారి అఖిల్ మహాజన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్లు కే. వీరస్వామి, ఆదర్శ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్లు బి. చంద్రశేఖర్, శ్రీకాంత్, నవీన్, బ్రాంచ్ ఆపరేషన్స్ మహేందర్, అడ్వైజర్లు రాథోడ్ రాజేంద్ర ప్రసాద్,అరుణ,చీఫ్ బిజినెస్ అసోసియేట్ లీడర్స్ మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బ్రాంచ్ మేనేజర్ కే. వీరస్వామి, "టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతి పాలసీదారుడి విశ్వాసాన్ని కాపాడటంలో ఎల్లప్పుడూ ముందుంటుంది. ఈ రోజు జరిగిన క్లెయిమ్ చెల్లింపు దానికి నిదర్శనం. పాలసీదారుల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడం మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఇలాంటి సేవా నిబద్ధతతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోంది.

# క్రీడల వల్ల మానసిక శారీరక సాంఘిక పరిపక్వత పెరుగుతుంది.వి.సి ప్రతాప్ రెడ్డి

**జై భీమ్ న్యూస్, (కే.యూ క్యాంపస్)**

కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల రెండవ దఫా క్రీడలు కాకతీయ యూనివర్సిటీ మైదానంలో అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కే.ప్రతాపరెడ్డి , ప్రొఫెసర్ మనోహర్, ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ అదే విధంగా స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య పాల్గొనడం జరిగింది. దీనికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్. ఎస్. కుమారస్వామి వ్యవరించారు ఈ క్రీడలు మూడు రోజులపాటు జరగనున్నాయని అదేవిధంగా మొత్తం ఐదు క్రీడలలో సాఫ్ట్ బల్. బాల్ బ్యాడ్మింటన్. ఖో ఖో. హ్యాండ్ బాల్ . 25- 10 -2025 రోజున ఉదయం 5 గంటలకు క్రాస్ కంట్రీ జరుగుతుంది. ఇందులో దాదాపు 500 మంది విద్యార్థులు ఉమ్మండి. వరంగల్.ఖమ్మం. ఆదిలాబాద్ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది. క్రీడలతోపాటు కాకతీయ యూనివర్సిటీ జట్టును కూడా ఎంపిక జరుగుతుందని ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్. ఎస్. కుమారస్వామి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జె. సోమన్న, సెక్రెటరీ డాక్టర్ కే.సునీల్ రెడ్డి ట్రెజరర్.ఎస్.కిరణ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బొల్లం.రమేష్ మిగతా కమిటీ సభ్యులు వి.సీ ముందు యూనివర్సిటీ క్రీడల అభివృద్ధికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలు ఉంచడం జరిగింది. దీనికి స్పందిస్తూ వీ.సీ కాకతీయ యూనివర్సిటీ క్రీడల అభివృద్ధికి అన్నివేళలా తాను తోడుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయని దీని వల్ల మానసిక, శారీరక, సాంఘిక పరిపక్వత పెరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని వారి యొక్క ఆరోగ్యాన్ని




మెరుగుపరుచుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారి దినచర్యలో వ్యాయామానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అని ప్రతి ఒక్కరూ వారి దినచర్యలో వ్యాయామానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వీ.సీ క్రీడల పట్ల తనకున్న అనుభవాన్ని చెప్పడం జరిగింది.

## ఎస్.ఎస్ స్.సి/ఓ.ఎస్.ఎస్.సి/వృత్తి పాఠశాల పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపుల షెడ్యూల్ విడుదల

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

2026 మార్చ్‌లో జరగనున్న యస్.యస్.సి., ఓ.యస్.యస్.సి., వృత్తి పాఠశాలల పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపుల షెడ్యూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం విడుదల చేసింది. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ మేరకు సమాచారం అందింది. విద్యార్థులు తమ పరీక్ష ఫీజులను సైబర్ ట్రెజరీ ద్వారా ఆన్లైన్‌లో చెల్లించవలసి ఉంటుంది. లేట్ ఫీజు లేకుండా ఫీజులు చెల్లించే చివరి తేదీ నవంబర్ 13, 2025గా నిర్ణయించబడింది. తదుపరి లేట్ ఫీజుతో చెల్లించగల గడువులు ఇలా ఉన్నాయి – రూ.50 లేట్ ఫీజుతో నవంబర్ 29 వరకు, రూ.200 లేట్ ఫీజుతో డిసెంబర్ 11 వరకు, రూ.500 లేట్ ఫీజుతో డిసెంబర్ 29, 2025 వరకు చెల్లించవచ్చు. ఫీజు వివరాల ప్రకారం రెగ్యులర్ విద్యార్థులకు రూ.125, వృత్తి విద్యార్థులకు రూ.110, ప్రైవేట్ విద్యార్థులకు రూ.125గా నిర్ణయించారు. కంపార్ట్‌మెంట్ పరీక్ష రాసే విద్యార్థులు రూ.60తో పాటు SSC ఫీజు రూ.125 చెల్లించాలి. ఫీజు చెల్లింపులు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి సైబర్ ట్రెజరీ లేదా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ ద్వారా చేయవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ షెడ్యూల్ ప్రకారం విద్యార్థుల ఫీజు చెల్లింపులు పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.

## జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన ఎంపి కడియం కావ్య



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సత్య శారదతో సమావేశమయ్యారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టుల పురోగతిపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలి. పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళను తక్షణం క్లియర్ చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి అని సూచించారు. రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్రం నుండి అదనపు నిధులు తెప్పించే ప్రయత్నం చేస్తానని ఎంపీ తెలిపారు. వరంగల్ అభివృద్ధి అంశాన్ని రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రధానంగా ప్రస్తావిస్తాను. జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వరంగల్‌ను జాతీయ స్థాయిలో నిలబెట్టడం నా లక్ష్యం అని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.

## పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు




**పస్రా. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా పస్రా గ్రామంలో పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ ఆదేశాల మేరకు పస్రా పోలీసు అధికారులు, సిబ్బంది, పస్రా గ్రామ ప్రజలు మరియు యువత సమన్వయంతో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ పస్రా సెంటర్ నుండి తాడ్వాయి రూట్ వైపు వెళ్ళి తిరిగి పస్రా సెంటర్ వద్దకు కొనసాగింది. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమానికి పస్రా సీఐ పి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత తెలంగాణ ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని అన్నారు. ర్యాలీ మొత్తం జోహార్ జోహార్ అమరవీరులకీ అంటూ నినాదాలతో కోనసాగి పస్రా సెంటర్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో పస్రా ఎస్ఐలు, మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**




హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# క్రూరమైన భూ కబ్జా !








**ఎస్సై నిర్వాహకంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టాదారులు**
**క్రిమినల్ ఆలోచనలతో కబ్జాలు చేస్తున్నారు**
**నిజమైన భూ హక్కదారులపై కేసులు కట్టడం విచిత్రంగా ఉంది**
**బత్తిని శ్రీనివాస్ రావు చేస్తున్న కబ్జా భూమిపై విచారణ ఉన్నట్టా లేనట్టా**
**ఇంత జరుగుతున్న కబ్జా మాత్రం ఆపడంలేదు**
**ఎస్సై బొజ్జ రవీందర్ అండతో కబ్జా సునాయాసం అవుతుంది**
**పోలీస్ పరువు కన్నా భూకబ్జాకే ప్రాధాన్యత పెరుగుతుంది**

**వరంగల్ క్రైమ్ జై భీమ్ న్యూస్ :**

బరాబర్ కబ్జా చేస్తాం ఏం చేస్తారో చేసు కొండంటూ సవాలు విసురుతున్న భూకబ్జాదారుల కబ్జాల పరంపర దినదినానికి వెర్రి చేష్టలను తయారు చేస్తుందని పట్టదారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఎస్సై బొజ్జ రవీందర్ అండతో రెచ్చిపోతున్న భూకబ్జాదారుడు బత్తిని శ్రీనివాస్ రావు తను కొనసాగిస్తున్న భూ కబ్జాల డ్రామాలు అంతా ఇంకా కాదని మనోవేదన చెందుతున్నారు.ఎస్సై బొజ్జ రవీందర్ కబ్జాదారుడు బత్తిని శ్రీనివాస్ రావులు పెడుతున్న ఇబ్బందులకు తట్టుకోలేక చావు ఒక్కటే శరణ్యం అనే విధంగా భయభ్రాంతులకు లోనవుతున్నారని తెలిపారు.సాధారణంగా భూములను కబ్జా చేయాలనే దుర్బుద్ధి భూకబ్జాదారులకు మాత్రమే కలుగుతుంది కానీ దానికి ప్రత్యక్షంగా సహకరిస్తున్న పోలీస్ అధికారి విచక్షణ రహితంగా పట్టాదారులను చిత్రహింసలు పెడుతుండడం చూస్తుంటే ఇంత పెద్ద ఉన్నతమైన పోలీసు వ్యవస్థలో పనిచేసుకుంటూ నన్ను ఎవరేం చేయలేరులే అనే విధంగా పట్టదారులను వేధిస్తూ భూకబ్జాదారులకు సహకరిస్తుండడం భరించరాని నేరంగా భావించాలని పట్టాదారులు అంటున్నారు.పవిత్రమైన పోలీస్ వృత్తిలో ఉండి సామాన్యులను వేధించడం ఎంతవరకు సమంజమో కబ్జా నిర్వాహకులు తెలుపాలంటూ పట్టాదారులు వాపోతున్నారు.ఎన్ని కేసులు పెట్టినా ఎంతలా వేధించైనా కబ్జాదారులకు సహకరించాలనే ముఖ్య ఉద్దేశంతో మాత్రమే ఉద్యోగం చేస్తున్నట్లుగా కబ్జానిర్వాహన తెలియజేస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ నివేదికలు కోర్టు ఆధారాలు ఎస్సై స్థాయి అధికారిముందు బలాదూర్ అవుతున్నట్లుగా అవన్నీ తన ముందు పనికిరావు అంటూ బత్తిని శ్రీనివాస్ రావు భూకబ్జాకు సహకరించడం మాత్రమే తనకు తెలుసుననే విధంగా ఎస్సై విధులు నిర్వహిస్తుండడం విచిత్రంగా ఉందన్నారు.సామాన్య ప్రజలను రక్షించడం కోసం కొంతమంది పోలీస్ అధికారులు ఎన్నో ఉన్నతమైన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటూ రక్షణాకల్పిస్తున్న సందర్భంగా దానికి పూర్తి విరుద్ధంగా ఎస్సై బొజ్జ రవీందర్ భూకబ్జాదారులు శ్రీనివాస్ రావు తన సోదరుడు వేణుగోపాల్ రావుకు సహకరిస్తుండడం బడే విచిత్రంగా ఉందంటూ పట్టాదారులు విమర్శిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భూమి కొలతలు నిర్వహించడానికి ఇరు వర్గాలకు నోటీసులు మంజూరు చేసి మోఖామీదికి వచ్చి సర్వే నిర్వహించిన అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ వరంగల్ 'అధికారిని బత్తిని శ్రీనివాసరావు అతని సోదరుడు బత్తిని వేణుగోపాల్ రావు సర్వే చేయనివ్వకుండా గొడవలు చేసి మధ్యస్థంగా ఆపి కోర్టు నుండి భూమి కొలవద్దంటూ ఏడిని బెదిరింపులకు గురి చేయడం కేవలం భూమిని కబ్జా చేయడం కోసమేనని పట్టదారులు తెలియజేస్తున్నారు.ఇదిలా ఉండగా గుండ్ల సింగారం గ్రామంలోని కుమార్ పల్లి శివారులో గల సర్వేనెంబర్ 1/1 పట్టాదారుల భూమిలో కబ్జానిర్మానాలు చేపడుతున్న బత్తిని శ్రీనివాస్ రావు ఎలాంటి ఆధారాలతో నిర్మాణాలు చేపడుతున్నాడని విచారిస్తున్న సందర్భంలో ఈ డాక్యుమెంట్తో భూమిని కబ్జా నిర్వహిస్తున్నారో చూపెట్టకుండా కేవలం ఎస్సై అండతో మాత్రమే కబ్జా నిర్వహిస్తున్నాడని పట్టదారులు చెప్తున్నారు.ఒకవైపు పోలీస్ కమిషనర్ సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఎస్బిఐ అడ్మిన్ ఏసిపిలు భూకబ్జాపై వివరాలను ఆరా తీస్తుండగా శుక్రవారం బత్తిని శ్రీనివాసరావు అతని సోదరుడు వేణుగోపాలరావు కబ్జా భూమిపై డోజర్ పెట్టి పనిచేస్తూ పట్టాదారులైన మహిళలను బెదిరింపులకు గురిచేస్తూ కబ్జా భూమిపై హంగామా సృష్టిస్తున్నారని అట్టదారులు అంటున్నారు.ఇంత జరుగుతున్న కబ్జా మాత్రం ఆగిపోవడం వెనకాల ముమ్మాటికి ఎస్సై బొజ్జ రవీందర్ బలమైన సహకారం భూకబ్జాదారులకు ఉందని పట్టాదారులు ఆరోపిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర హోమ్ మినిస్టర్ ఇలాకాలో తెలంగాణ రాష్ట్ర డిజిపి సంస్థలో ఇలాంటి కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులకు చర్యలు ఉండవా అంటూ పట్టాదారులు మనోవేదనతో వేడుకుంటున్నారు.

# సృష్టికి ప్రతి సవాలు విసిరింది తెలంగాణా కళ

**హైదరాబాద్, డిపార్టుమెంటు అఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చర్, గవర్నమెంట్ అఫ్ తెలంగాణా సంచాలకులు డాక్టర్. నరసింహ రెడ్డి అనుగు**

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో, నేటి ఉదయం, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అద్యక్షతన నిర్వహించిన ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు 9 వ స్మారక ఉపన్యాస కార్యక్రమం లో ముఖ్య అతిదిగా విచేసి, కాళోజి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి “సాయుధపోరాటం, తోలి మలి దశ ఉద్యమాలు : కవిత్వం” పై స్మారక ఉపన్యాసం చేసారు, తెలంగాణా కేంద్ర బిందువు వరంగల్ అని, కాళోజి స్వేచ్ఛ కు, ఇచ్చుకు, కు ప్రతీకా అని, మనస్సు చోప్పింది బహిరంగంగా వెల్లడించే మనస్తత్వం అని అన్నారు, తెలంగాణా గొప్ప సృజన కారులకు నిలయం అన్నారు, ఎక్కడ సంఘర్షణ ఉంటుందో, అక్కడ సృజన ఉంటుంది అన్నారు, సాహిత్యం, కళలు అబివృద్ధి చెందింది తెలంగాణా లో అన్నారు, మొదటి దశ ఉద్యమం, మాలి దశ ఉద్యమం, 2014 లో వచ్చిన ఉద్యమాల లో కవిత్వం ప్రధాన భూమిక వహించింది అని వెల్లడిస్తూ ఎంతో మంది కళాకారులూ, వారి కవితలను, పాటలను వెల్లడించారు, సోషల్ మీడియా లేని కాలం లో కవిత్వం భూమిక వహించింది అని అన్నారు, కవిత్వం ద్వార ప్రశంసలు వచ్చాయి అన్నారు, సాయుధ పోరాట సమయం లో గొప్ప సాహిత్యం వచ్చింది అన్నారు, నూరేళ్ళ చరిత్ర లో ఎంతో గొప్ప కవిత్వం వచ్చింది అని, తెలంగాణా గురుంచి తెలుసుకోవలసిన అవసరం నేటి విద్యార్థులు కు ఉంది అన్నారు, ఈ కార్యక్రమం అద్యక్షత వహించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలంగాణా ఉద్యమం లో కవుల పాత్ర, వారి కవిత్వ పాత్ర అమోఘం అన్నారు, విశ్వవిద్యాలయ విద్యార్థులు వారి సబ్జెక్టు కే పరిమితం కాకుండా, సాహిత్యం, కళలు పై కూడా దృష్టి పెట్టాలి అన్నారు, డాక్టర్. అంపశయ్య నవీన్ మాట్లాడుతూ ప్రపంచానికి కాళోజి ని అందించింది, పొట్లపల్లి శ్రీనివాస్.. మాట్లాడుతూ మానవత్వానికి నిలువెత్తు సంతకం కాళోజి అన్నారు, వి.ఆర్. విద్యార్థి కాళోజి ఫౌండేషన్ గురుంచి వివరించారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం స్మారక ఉపన్యాస కర్త ను పరిచయం చేశారు.ప్రజా సంబంధాల అధికారి డాక్టర్. పృథ్వీరాజ్.వల్లాల సంయోజకులు గా వ్యవహరించారు.




# అనాధ వృద్ధులకు అండగా బాలవికాస సంస్థ



**హన్మకొండ జిల్లా (హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం వేడుకలు హసన్‌పర్తి ఇందిరా కాలనీ మినీ కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ తుమ్మ జ్యోతి కిరణ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలవికాస మహిళా ప్రోగ్రాం ఆధ్వర్యంలో హసన్‌పర్తి, ఎల్కతుర్తి మండలాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి కొడుకులు, బిడ్డలు లేని అనాధ వృద్ధులను గుర్తించి వారి జీవిత మనుగడకు తోడ్పడుతున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతి వృద్ధునికి ?2,500 చొప్పున సహాయం అందజేస్తున్నామని, ఈసారి మొత్తం 43 మంది వృద్ధులకు ?10,750 విలువైన ఆర్థిక సహాయం అందించామని వివరించారు. గ్రామాలలోని మంచి మనసున్న దాతలను కలిసి అనాధ వృద్ధుల పరిస్థితిని వివరించి, వారి సహకారంతో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని ఆమె చెప్పారు. రెండు మండలాల ప్రజల మద్దతుతో ఈ సేవా కార్యక్రమం సమాజంలో మానవతా విలువలను ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఏ. శాంతి, కిరణ్, రవి, పి. మల్లేశం, వైద్యులు డా. తేజస్విని, డా. సువర్ణ, బండారి శేఖర్, కృపాకర్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది కుమార్, నరేష్, బాలవికాస మండల కోఆర్డినేటర్లు రమ, శోభ, పద్మ, రూప, మహేశ్వరి, అనాధ వృద్ధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. దాతల సహకారంతో సాగే ఈ సేవా కార్యక్రమం వృద్ధుల జీవితాల్లో నిజమైన ఆశాకిరణంగా మారింది.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన దంతాలపల్లి ఎస్సై




**దంతాలపల్లి, జై భీమ్ న్యూస్**

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ నందు మండల కేంద్రంలోని విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై పి.రాజు దంతాలపల్లి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నందు సిబ్బంది యొక్క విధులు, అత్యవసర సమయాలలో ఎలా స్పందించాలో విద్యార్థులకు వివరించడం జరిగింది, విద్యార్థిని విద్యార్థులు అందరూ సెల్ ఫోన్ కి దూరంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వస్తే స్పందించవద్దని క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన సిఐ సూర్యప్రకాష్




**గూడూరు, జై భీమ్ న్యూస్**

పోలీస్ స్మరక వారోత్సవం సందర్భంగా గూడూరు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం గూడూరు సిఐ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ని సందర్శించి పోలీస్ వ్యవస్థ భద్రత విధానాలు ఆయుధాలు సాంకేతిక పరికరాల గురించి విద్యార్థులకు సిఐ సూర్య ప్రకాష్ తెలియజేయడం జరిగింది ముఖ్యంగా యువత చెడు మార్గంలో నడవకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్


**వరంగల్ జై భీమ్ న్యూస్**

దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ప్రతి నెల నాల్గవ శనివారం ప్రత్యేక ఫిర్యాదు పరిష్కార సమావేశం నిర్వహించబడుతున్నది. ఈ క్రమంలో నేటినుండి ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకులిలి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశం జరుగనుంది. జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి ఒక ప్రకటనలో తెలిపారు ు దివ్యాంగులు, వయోవృద్ధులు తమ సమస్యలు, వినతిపత్రాలు ఈ సమావేశంలో సమర్పించి తక్షణ పరిష్కారం పొందవచ్చని అన్నారు. సమాజంలోని దివ్యాంగులు, వృద్ధులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ సమావేశాన్ని వినియోగించుకోవాలని అధికారిణి సూచించారు.

## వ్యాసరచన పోటీలు నిర్వహించిన పస్రా పోలీసులు

**పస్రా, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా పస్ర పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ ఆదేశాల మేరకు, ములుగు డి.ఎస్.పి రవీందర్ మరియు పస్రా సీఐ దయాకర్ సూచనల మేరకు విద్యార్థులలో అవగాహన కలిగించేలా డ్రగ్స్ ముప్పు %-% డ్రగ్స్ నివారించడంలో పోలీసు పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. తదనంతరం, డ్రగ్స్ వలన కలిగే హాని గురించి తెలియపరచి అవి సమాజానికి ఎంత చేటు చేస్తాయో విశదీకరించి డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటులో నేటి విద్యార్థులదే కీలక పాత్ర అని తెలిపి, ప్రతి విద్యార్థి తమ విద్యార్థి దశ నుండే మత్తుమాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని వాటి మాయలో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.



## ప్రియాంక ఖర్గేను కలిసి మద్దతు తెలిపిన దళిత సంఘాల నాయకులు

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



కర్ణాటక రాష్ట్రా ప్రభుత్వనికి చెందిన దళిత సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడు, గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ మంత్రి ప్రియాంక ఖర్గే ను దళిత సంఘాల నాయకులు మరియు కర్ణాటక భీమ్ సేన మరియు అనేక దళిత సంస్థలు బెంగళూరులోని అతని నివాసంలో కలుసుకుని నవంబర్ రెండవ తేదీన చిత్తాపూర్ లో ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తామన్న ర్యాలీకి వ్యతిరేకంగా భీమ్ ఆర్మీ తలపెట్టిన ర్యాలీకి తమ మద్దతు ఉంటుందని కర్ణాటక భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ రామలింగయ్య తెలిపారు. అదేవిధంగా, డిసెంబర్ 6న, బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవ వేడుకల్లో భాగంగా, రాజ్యాంగ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జైకాంత్ అన్నా, బెంగళూరులోని ప్యాలెస్ గ్రౌండ్స్‌లో ముంబయి తరహా చైత్య భూమి కార్యక్రమానికి సిద్ధమవుతున్నారు. కర్ణాటక భీమ్ సేన (ರಿ) సంస్థ కూడా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు మరియు బెంగళూరులో జరిగే బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవ వేడుకల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లా, తాలూకా, మరియు గ్రామ నాయకులు తన మద్దతును తెలిపారు.

## ఛాట్ పూజా స్థలాన్ని పరిశీలించిన అరవింద్ లింబవళి





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

ఇదే నెల అక్టోబర్ 27 మరియు 28 తేదీలలో సాదరమంగల గ్రామ చెరువులో జరగనున్న ఛాట్ పూజ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు బిజెపి మాజీ మంత్రి అరవింద్ లింబవళి స్థల పరిశీలన నిర్వహించి, కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా, రూరల్ మండల అధ్యక్షుడు హెచ్.ఎస్. పిల్లప్ప, ఛాట్ పూజ కమిటీ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే.చైతన్య కుమారి కీ డాక్టరేట్

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**



కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ పరిశోధకురాలు కే. చైతన్య కుమారి కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల. డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ కే. చైతన్య కుమారి "పబ్లిక్ పాలసీ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ ఎ స్టడీ అఫ్ ఐ.టి.డి.ఎ ప్రోగ్రామ్స్ ఇన్ కొమురం భీమ్ అసిఫా బాద్ డిస్ట్రిక్ట్" అనే అంశం పై విభాగ ఆచార్యులు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పర్యవేక్షణలో పూర్తి చేసారు, మంచిర్యాల్ జిల్లాకు చెందిన చైతన్యకుమారి ని విభాగ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు , విద్యార్థులు అభినందించారు.

## బస్సులోంచి దూకి బతికిన సుబ్రమణ్యం

**ప్రాణాలు కాపాడుకున్న బిక్కవోలు గంగాధర్ రెడ్డి**

**కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు బస్సు ప్రమాదం నుంచి కాకినాడకు చెందిన సుబ్రహ్మణ్యం సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం కర్నూలులోని ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నాడు. 'బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున పొగ కమ్మేయడంతో గందరగోళం ఏర్పడింది. చీకట్లో ఏదీ సరిగ్గా కనబడలేదన్నారు. వెనుక వైపు అద్దం నుంచి అతికష్టం మీద దూకాం' అని సుబ్రహ్మణం తెలిపారు. ఇకపోతే ప్రమాదంలో కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన శ్రీనివాసరెడ్డి (39) మృతి చెందాడు. ఊబలంకకు చెందిన శ్రీనివాస్ రెడ్డి క్రేన్ బిజినెస్‌లు ఉన్నాయి. అతని పక్కనే కూర్చున్న యూపికి చెందిన పంకజ్ కూడా మృతి చెందాడని భావిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుక చెందిన మల్లిడి గంగాధర్ రెడ్డి ప్రాణాలతో బయటపడ్డాడు.

# అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం





**అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం..**
**వర్షాకాలంలో నీరు నిల్వకుండా చాలా ప్రాంతాలు మెరుగు**
**ఒకే రోజు 4.07 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,మేయర్**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 57 వ డివిజన్ 59 డివిజన్ లలో సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైనేజీ నిర్మాణం రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనులను చేస్తున్నామని ప్రతి డివిజన్ లో అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రానున్న రోజుల్లో డివిజన్ ల పర్యటన చేయనున్న తరుణంలో ప్రతి కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.


## అమ్మవారిని దర్శించిన వరంగల్ నూతన ఆర్డీఓ సుమ



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సుమ శుక్రవారం అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారి దివ్యదర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అడుగుపెట్టిన ఆర్డీఓకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత సుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆర్డీఓ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి కర్పూరనైవేద్యం సమర్పించారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేష వస్త్రాలను బహూకరించి, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సేవలో తాను కృషి చేస్తాను. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పనిచేస్తాను" అని తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు ఈ సందర్బంగా పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగాయి.


## హైదరాబాద్ ఔటర్ రింగ్ పై కారులో మంటలు!




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

కర్నూలు బస్సు ప్రమాదం ఘటన మరువక ముందే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్ పై ఓ కారులో మంటలు చెలరేగాయి, స్థానికుల వివరాల ప్రకారం సిద్దిపేట నుంచి హైదరా బాద్ కు శుభకార్యానికి వెళ్తున్న కారులో పటాన్చెరు ఓ ఆర్ ఆర్ పైకి రాగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో కారులో ఏడుగురు ప్రయాణిస్తు న్నారు. వారంతా సకాలంలో అప్రమత్తమై కిందికి దిగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది, అటుగా వెళ్తున్న పటాన్‌చెరు బీఆర్ఎస్ నేత మాణిక్ యాదవ్ వారికి సహకరించారు. కారులోని కుటుంబ సభ్యులు అంతా సురక్షితంగా బయటపడగా, కారు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బందికి అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

## హైదరాబాదు-బెంగళూరు రూట్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు







**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పట్ల వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం వారి కుటుంబాలను ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని కూడా ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఘటనపై సీ.ఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, సంబంధిత అధికారులు అవసరమైన సహాయక చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు వెల్లడించారు.

## కర్నూలు జిల్లా బస్సు దుర్ఘటన

**కావేరీ యాజమాన్యంతో పాటు డ్రైవర్‌పై కేసు**

**కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లా బస్సు దహన ఘటనకు సంబంధించి కావేరీ ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై కర్నూలు జిల్లా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ బస్సులో ప్రయాణించిన ప్రయాణికుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు పెట్టారు. ఇప్పటికే ఆ బస్సుకి చెందిన ఒక డ్రైవర్ శివ నారాయణ పోలీసుల అదుపులో ఉన్నారు. అయితే, పరారీలో మరో డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య ఉన్నారు. ముత్యాల లక్ష్మయ్యపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికుల మృతికి కారణమయ్యారని కావేరి బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై పోలీసులు కేసులు పెట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా డీఐజీ కోయ ప్రవీణ్ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. బస్సు ప్రమాద ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయింది. బైక్ ఢీకొనడంతో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులకి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రజావగాహనతోనే మార్పు సాధ్యం






### హైడ్రాకు అన్ని వర్గాల నుంచి సహకారం
### ఆ దిశగా విజయం సాధించామన్న హైడ్రా కమిషనర్

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుందని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ అన్నారు. హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు.. హైడ్రా ఏం చేస్తుందనే విషయమై ఇప్పుడు అందరిలో అవగాహన వచ్చిందని అన్నారు. ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లమాటిక్ రిలేషన్స్ (ఐ.సీ.సీ.డీ.ఆర్) ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్స్ డే ను పురస్కరించుకుని "మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో సంస్కరణల అవసరం" అనే అంశంపై గ్రీన్ పార్కు హోటల్‌లో శుక్రవారం జరిగిన సదస్సులో హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఆ దిశగా నగరంలో మెరుగైన జీవన విధానాలు పెంపొందించేందుకు హైడ్రా పని చేస్తోందని చెప్పారు. ఆ క్రమంలోనే ఆక్రమణల తొలగింపు.. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను పెద్దయెత్తున చేపట్టామని అన్నారు. ఇటీవల హైడ్రా వార్షికోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలో నాలుగైదు తరగతు విద్యార్థులు కూడా చెరువు ఎఫ్‌టీఎల్(ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ల గురించి వివరించిన తీరే హైడ్రా పట్ల ప్రజల్లో అవగాహన వచ్చిందనడానికి నిదర్శనమన్నారు. భారీ వర్షాలు పడినా.. వరదలు నివారించాం అని అన్నారు.నగరంలో చెరువులను పునరుద్ధరిస్తున్నామని.. ఆక్రమణలతో చెరువు ఆనవాళ్లు కోల్పోయిన బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ చెప్పారు. త్వరలోనే మరో 5 చెరువులు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే నాలాలను కూడా పరిరక్షించే పనిని చేపట్టామని చెప్పారు. ప్యాట్నీ నాలా విస్తరణతో 7 కాలనీలకు వరద ముప్పు తప్పించామన్నారు. నాలాల్లో పెద్దమొత్తంలో పూడికను తొలగించి ఈ ఏడాది వరద ముప్పును తగ్గించామన్నారు. చెరువులు.. వాటిని అనుసంధానం చేసే నాలాలను కాపాడుకోకపోతే.. నగరాలను వరదలు ముంచెత్తుతాయని హెచ్చరించారు. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసినా.. నగరంలో వరద కష్టాలు లేకుండా జాగ్రత్త పడ్డామని చెప్పారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నివేదిక ప్రకారం నగరంలో 61 శాతం చెరువులు మాయం అయ్యాయని.. ఇప్పటికైనా అప్రమత్తం కాకపోతే మిగతా 39 శాతం కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో హైడ్రాను ఏర్పాటు చేసి.. చెరువులు, నాలాల పరిరక్షణకు పెద్ద పీట వేస్తోందన్నారు.15 నెల్లో వెయ్యి ఎకరాలు కాపాడాం అని అన్నారు.ప్రభుత్వ భూములు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పరిరక్షించుకోవాల్సిన అవసరంపై ప్రజల్లో ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ చెప్పారు. హైడ్రా ఏర్పాటు చేసి ఏడాది దాటి 3 నెలల వ్యవధిలో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామన్నారు. దీని విలువ దాదాపు రూ. 60 వేల కోట్లు ఉంటుందన్నారు. రియర్ అడ్మిరల్ ఆర్. శ్రీనివాసరావు, మేజర్ ఎస్.పి.ఎస్ ఓబెరాయ్ గౌరవ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. హైడ్రా లక్ష్యాలు ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్.డి.జి.ఎస్) తో అనుసంధానంగా ఉన్నాయని ఆయన అన్నారు. పద్మ కాంత హజారిక (ఓ.ఎస్.డి/మిషన్ డైరెక్టర్, ఏ.పీ.టీ.డీ.సీ.ఎల్ అస్సాం), సర్సింగ్ ఎంగ్టి (చైర్మన్, డొరోతి వాలంటరీ అసోసియేషన్) ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. దేశాల మధ్య సాంస్కృతిక, దౌత్య సంబంధాలను బలపరచడమే ఐ.సి.సి.డి.ఆర్ ధ్యేయమని ఆ సంస్థ సెక్రటరీ జనరల్, అంబాసిడర్ డా. శ్రీనివాస్ ఎలూరి పేర్కొన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ అవార్డులను ఈ సందర్భంగా అందజేశారు.

## అదనపు కిచెన్ వసతి, సెమినార్ హాల్‌ను ప్రారంభించిన కే.యు వి.సి ఆచార్య. కే.ప్రతాప్ రెడ్డి





**జై భీమ్ న్యూస్ (కే. యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ న్యూ పి.జి.హాస్టల్ రూపాయలు 40.00 లక్షల తో అదనపు కిచెన్ వసతి ని కల్పించారు, నేటి ఉదయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ప్రారంభించారు, 3800 చదరపు అడుగులు విస్తీర్ణం లో, 600 మంది విద్యార్థుల కు అదనపు కిచెన్ అవసరాలు పూర్తీ చేసారు, అదే విధంగా హ్యూమానిటీస్ బిల్డింగ్ లోని సెమినార్ హాల్ ను ఆధునీకరించారు,1600 చదరపు అడుగులు విస్తీర్ణం, 135 సీటింగ్ సామర్థ్యం తో, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం లో, రూపాయలు 13.00 లక్షలు వెచ్చించటం జరిగింది అని, డెవలప్మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి వెల్లడించారు, ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి.రాజ్ కుమార్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట. శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ సుకుమారి, డాక్టర్. చిర్రా రాజు, అనితా రెడ్డి, ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య అమరావేణి, డాక్టర్ నరేందర్, డాక్టర్ మంజుల, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టర్ మరివు మేజిస్టేట్ స్టెమ్

### 60 శిక్షణ శిబిరం సందర్శన





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండ జిల్లా ఎటునాగారం ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ (ఎంపీసీ) మరియు బయాలజీ (బైపీసీ) విద్యార్థుల కోసం ఐఐటీ, ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలకు అవసరమైన జేఈఈ మరియు నీట్ పరీక్షలకు సన్నద్ధత కోసం నిర్వహిస్తున్న స్టెమ్ 60 (షెడ్యూల్ ట్రైబ్ ఇంజనీరింగ్ అండ్ మెడిసిన్ -60) శిక్షణా శిబిరాన్ని ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ట్రైనింగ్ టేబుల్ నిర్వహణ, బోధన వ్యవస్థ, నిర్వహణ కార్యక్రమాలు, పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ సబ్జెక్టులు, స్టడీ మెటీరియల్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ బోధన పద్ధతులు, పరీక్షా ఫలితాల తీయారీ, బాలురు%-%బాలికల ప్రగతి, వసతిగృహాల సదుపాయాలు మొదలైన విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీఓ హనుమకొండ, ఆర్.సి.ఓ, డీఎస్ వెంకన్న, ప్రిన్సిపాల్ టీడబ్ల్యూ స్టడీ సర్కిల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జి.ఎం.యూ, కే.యూ మధ్య విద్యార్థి అధ్యాపక పరిశోధన మార్పిడి కార్యక్రమం కోసం ఒప్పందం

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

వాషింగ్టన్ డి.సి.లోని యు.ఎస్ "ఇండియా సాలిడారిటీ మిషన్" వ్యవస్థాపక చైర్మన్ పులి.రవి చొరవతో, వర్జీనియాలోని ఫెయిర్‌ఫాక్స్‌లో ఉన్న జార్జ్ మాసన్ విశ్వవిద్యాలయం (జి.ఎం.యూ) ప్రతినిధి బృందం వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం (కే. యూ)ని సందర్శించింది. జి.ఎం. యూ బృందంలో గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కమ్మీ సంఘేరా, కంప్యూటర్ సైన్స్ విభాగం అసోసియేట్ చైర్ డాక్టర్.రాబర్ట్ పెటిట్ ఉన్నారు. ఈ బృందం కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, ప్రొఫెసర్ వెంకట్రామ్ రెడ్డి, ప్రొఫెసర్ పి. మల్లా రెడ్డి, ప్రొఫెసర్ ఎం. సదానందం, డాక్టర్ బి. రామ, డాక్టర్ డి. రమేష్, డాక్టర్ రమణ, డాక్టర్ బిక్షలు వంటి సీనియర్ నిర్వాహకులతో విస్తృత చర్చలు జరిపింది. జి.ఎం.యూ, కే. యూ మధ్య విద్యార్థి, అధ్యాపక పరిశోధన మార్పిడి కార్యక్రమాల కోసం అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) కుదుర్చుకునే అవకాశాలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి. రెండు సంస్థలు పరస్పర సహకారానికి పునాది వేయడానికి ప్రారంభ దశలో విద్యా పాఠ్యాంశాలను పంచుకోవడానికి అంగీకరించాయి. సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసింది.



## ప్రజావాణిలో స్వీకరించే ఫిర్యాదులను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రూపొందించిన ప్రత్యేక ఆన్‌లైన్ డ్యాష్‌బోర్డ్.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ఫిర్యాదుల స్వీకరణ, వాటి విభజన, సంబంధిత శాఖలకు రవాణా, పరిష్కార స్థితిని ట్రాక్ చేయడం వంటి ప్రక్రియలను ఈ డ్యాష్‌బోర్డ్ ద్వారా ఒకే వేదికలో సులభంగా పర్యవేక్షించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదు పట్ల సకాలంలో స్పందించి, తక్షణ పరిష్కారం ఇవ్వడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు.డ్యాష్‌బోర్డ్ పనితీరును మరింత సమర్థవంతంగా, వినియోగదారుని సౌలభ్యానికి అనుగుణంగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు కూడా చేశారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత విభాగాధిపతులు, ఐటీ విభాగ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎంను కలిసిన హైడ్రా కమిషనర్

### హైడ్రా లాంటి వ్యవస్థ అన్ని రాష్ట్రాలకూ అవసరమంటూ పవన్ కితాబు

**జై భీమ్ న్యూస్ (మంగళగిరి)**





ఓ వివాహ వేడుకకు విజయవాడ వెళ్లిన హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. హైడ్రా లాంటి వ్యవస్థ ఏ.పీతో పాటు అన్ని రాష్ట్రాలకూ అవసరమని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అన్నారు. పాలకుల ముందు చూపు.. నిబద్ధత గల అధికారుల పని తీరు ఏ వ్యవస్థకైనా మంచి పేరు తీసుకువస్తాయన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా హైడ్రా రూపంలో సరికొత్త వ్యవస్థను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. కొత్త వ్యవస్థను తీసుకురావడమే కాకుండా.. సరైన అధికారిని నియమించడం.. అధికారాలు కట్టపెట్టడం.. పూర్తి స్వేచ్ఛతో పని చేసే అవకాశం కల్పించడం జరిగితే ఫలితాలు బాగుంటాయన్నారు. ఎంతో నిబద్ధతతో పని చేస్తున్న ఏ.వీ రంగనాథ్ ని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభినందించారు.

# బస్సుప్రమాద ఘటపై సమగ్ర విచారణ

### ప్రమాదంనపై మంత్రి పొన్నం దిగ్భ్రాంతి

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరిన నేపథ్యంలో.. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఘటనపట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# ఆపద్బాంధవుడు నవీన్

## ఆరుగుని కాపడిన యువకుడు

### కారులో ఆరుగుని హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధం కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ సమయంలో ఓ యువకుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి ఆరుగరిని కాపాడాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును బైక్ ఢీకొనడంతో చెలరేగిన మంటలు పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39మంది ప్రయాణికులు ఉన్నారు. మంటల్లో చిక్కుకుని 19మంది సజీవ దహనం కాగా.. మిగతా ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అద్దాలు పగలగొట్టి బస్సు నుంచి బయటపడిన కొందరు ప్రాణాలను దక్కించుకున్నారు. ప్రయాణికుల్లో కొందరిని నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. క్షతగాత్రుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఆ సమయంలో ఏం జరిగిందనే విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. హిందూపూర్ నుంచి నంద్యాలకు తాను వెళుతుండగా ఘటనా స్థలంలో బస్సు మంటల్లో దగ్ధమవుతూ కనిపించిందని నవీన్ చెప్పారు. బస్సులో నుంచి బయటపడ్డ ఆరుగురిని తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. బస్సు చుట్టూరా మంటలు వ్యాపించాయని, వాహనాన్ని సమీపించే అవకాశమే లేకుండా పోయిందని వాపోయారు. రమేశ్ అనే ఓ ప్యాసెంజర్ బస్సు అద్దం పగలగొట్టుకుని బయటకు వచ్చినట్టు అతడు తెలిపారు. అది మనిషి పట్టేంత వెడల్పు కూడా లేకపోవడంతో కొందరికి గాజు గుచ్చుకుని గాయాలయ్యాయని వెల్లడించారు. ఆరుగురు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ఇక పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి.. బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి పోలీసులు సమాచారం అందించారు. బస్సును బైక్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి పక్కకు పడిపోగా బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఈ క్రమంలో పెట్రోల్ లీక్ కావడంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలు బస్సును దగ్ధం చేశాయి. బస్సు డ్రైవర్లలో ఒకరు పరారవ్వగా.. మరొకరు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు.



# కర్నూలు జిల్లా బస్సు ప్రమాదం

### మెదక్‌కు చెందిన తల్లీకూతుళ్ల దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో తెలంగాణలోని మెదక్ జిల్లాకు చెందిన తల్లీకుమార్తె కూడా మృతిచెందారు. మృతులను శివ్వాయిపల్లికి చెందిన సంధ్యారాణి (43), చందన (23)గా పోలీసులు వెల్లడించారు. కుమార్తె చందనను బెంగళూరులో డ్రాప్ చేసేందుకు సంధ్యారాణి వేమూరి కావేరి బస్సు ఎక్కింది. బెంగళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో చందన ఉద్యోగం చేస్తోంది. సంధ్యారాణి.. తన భర్త ఆనంద్‌కుమార్‌తో కలిసి మస్కట్‌లో ఉంటున్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా కుమార్తె చందన జాబ్ చేస్తున్నారు. అయితే పెళ్లి వేడుక కోసం సంధ్యారాణి దంపతులు గ్రామానికి వచ్చారు. బిజినెస్ దృష్ట్యా ఆనంద్‌కుమార్ వారం రోజుల క్రితం తిరిగి మస్కట్ వెళ్లిపోయారు. సంధ్యారాణి వెళ్లాల్సి ఉండగా.. ఆమెకు జ్వరం వచ్చింది. జ్వరం తగ్గాకా వెళదామని ఆమె నిర్ణయించుకుని తన ప్రయాణాన్ని ఆపేశారు. కుమార్తెను బెంగళూరులో విడిచిపెట్టి మస్కట్ వెళ్లాలనుకున్నారు. ఈ క్రమంలో బస్సులో వెళ్తుండగా ఊహించని ప్రమాదం ఎదురైంది.

# నెల్లూరు జిల్లాకు చెందిన నలుగురు మృతి

### గొల్లరమేశ్ కుటుంబం సజీవదహనం

**కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ ప్రమాదంలో గొల్ల రమేశ్ (35), ఆయన భార్య అనూష (30), కుమార్తె మన్విత (10), కుమారుడు మనీశ్ (12) మృతి చెందారు. బంధువులు ఘటనా స్థలికి చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. బస్సు బైక్‌ను ఢీకొట్టిన తర్వాత ద్విచక్రవాహనం బస్సు కిందకు దూసుకెళ్లడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పలువురు సజీవదహనమయ్యారు.

# పొగ కమ్ముకోవడంతో స్పృహ కోల్పోయి ఉంటారు

### తరవాత మంటల్లో కాలి బూడిదయ్యారు

### ఫోరెన్సిక్ నిపుణుడు అలీఖాన్ విశ్లేషణ

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తీరును ఫోరెన్సిక్ నిపుణుడు అలీఖాన్ విశ్లేషించి పలు వివరాలు వెల్లడించారు. బైక్ బస్సు కిందకు దూసుకెళ్లడం వల్ల బైక్ నుంచి లీక్ అయిన పెట్రోల్‌తో మంటలు చెలరేగి ఉంటాయన్నారు. అయితే బస్సులోని కార్గో అంటుకోవడం వల్లే మంటలు ఎక్కువగా వ్యాపించి ఉండొచ్చని తెలిపారు. బస్సులో చోటు తక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు బయటకు రావడానికి ఎక్కువగా అవకాశం ఉండదన్నారు. పాలీయూరీతిన్ ఫోమ్ కాలడం వల్ల విషపూరిత పొగ వ్యాపించి ప్రయాణికులు స్పృహ కోల్పోవచ్చన్నారు. అందువల్ల చాలా మంది ప్రయాణికులు అక్కడే అగ్నికి ఆహుతై ఉంటారని అలీఖాన్ విశ్లేషించారు.

# బస్సు దుర్ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేమూరి కావేరి మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

# కాలిన బస్సును తొలగించే క్రమంలో అపశృతి

### క్రేన్ పక్కకు ఒరగడంతో డ్రైవర్‌కు గాయాలు

**కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు శివారులోని చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదం జరిగిన స్థలంలో మరో దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును పక్కకు తీస్తుండగా క్రేన్ బోల్తా పడింది. ఈ ఘటనలో క్రేన్ డ్రైవర్‌కు గాయలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాలిన బస్‌ఉను తప్పించేందుకు క్రేన్‌ను రప్పించారు. అయితే బస్సును తీసే క్రమంలో ఒక్కసారిగా క్రేన్ పక్కకు ఒరిగింది. దీంతో డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. బైకును ఢీ కొని మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

# బస్సు ప్రమాదంలో బైకర్ శివశంకర్ మృతి

### ఆస్పత్రి వద్ద కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

**కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లా శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన వ్యక్తి పేరు శివశంకర్‌గా తెలుస్తోంది. శివశంకర్ కర్నూలు పట్టణంలోని ప్రజానగర్‌కి చెందిన వ్యక్తి. శివశంకర్ మృతిచెందాడని సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా శివశంకర్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. శివశంకర్ గ్రానైట్ పనికి వెళ్తాడని, గురువారం రాత్రి ఇంటికి వచ్చాడని తల్లి చెబుతూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శుక్రవారం తెల్లవారుజామున పనికోసం వెళ్లాడని తెలిపింది. తన పని అయిపోయిన తర్వాత ఇంటికి వస్తానని శివశంకర్ చెప్పాడని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. గ్రానైట్ పనులతో పాటు పెయింటింగ్ పనులకి కూడా రోజూవారీ కూలిగా వెళ్తాడని శివశంకర్ సోదరుడు చెప్పాడు. శివశంకర్ ఎక్కువగా గ్రానైట్ పనులకి పల్సర్ బైక్ పైనే వస్తుండేవాడని గ్రానైట్ యజమాని తెలిపారు. ఆ బైక్‌నే శివశంకర్ వినియోగిస్తుంటాడని గ్రానైట్ యజమాని పేర్కొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ట్రావెల్స్ బస్సుల చెలగాటం

### కర్నూలు ఘటనపై బిజెపి అధ్యక్షుడు రామ్ దిగ్భ్రాంతి

### కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ప్రభుత్వం సమగ్ర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్ రావు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. బస్ ఘటనలో ఎక్కువ సంఖ్యలో మృతులు ఉండటం విషాదకరమన్నారు. మృతులకు తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల పరిహారం

**న్యూఢిల్లీ,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి

### ఒకరు ఎపివాసి కాగా..మరొకరు తెలంగాణ వాసి

### ఇద్దరు అమ్మాయిలూ బెంగుళూరులో పని

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతిచెందారు. ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడుకు చెందిన గన్నమనేని ధాత్రి (27), తెలంగాణలోని యాదాద్రి జిల్లా గుండాల మండలం వస్తకొండూరుకు చెందిన అనూషరెడ్డి చనిపోయారు. వీరిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. ధాత్రి ఇటీవల హైదరాబాద్‌లోని పెదనాన్న ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు గురువారం రాత్రి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ధాత్రి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలి తల్లి వాణి, బంధువులు సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. ధాత్రి మృతికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. యాదాద్రి జిల్లాకు చెందిన అనూషరెడ్డి దీపావళికి స్వగ్రామానికి వచ్చి గురువారం రాత్రి బెంగళూరుకు బయల్దేరారు. ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కి ఈ దుర్ఘటనలో మృతిచెందారు. అనూష మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీమున్నీరవుతున్నారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన మరికొందరిని గుర్తించాల్సి ఉంది.

# మంటలు గుర్తించి కిందకు దూకా

### ప్రాణాలతో బయటపడ్డ ఆకాశ్

కర్నూలు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్): కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురి కావడంతో పలువురు సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాద సమయంలో కొందరు ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రాణాలతో బయటపడిన ప్రయాణికుడు ఆకాశ్.. ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను దీపావళికి హైదరాబాద్ వచ్చి తిరిగి బెంగళూరు వెళ్లేందుకు బస్సు ఎక్కినట్లు చెప్పారు. బస్సులో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. హఠాత్తుగా లేచి చూడగా పెద్దఎత్తున మంటలు వచ్చాయి. వెంటనే బస్సు అద్దం పగలగొట్టి బయటకు దూకేశాను. నాతో పాటు బస్సులో నుంచి మరో ఇద్దరు బయటకు దూకారని ఆకాశ్ వివరించారు.

# బస్సు ప్రమాదంలో ఆచూకీలేని తల్లీకొడుకు

**పటాన్‌చెరు,అక్టోబర్24(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరుకు చెందిన తల్లీ కుమారులు పిలోమి నాన్ బేబీ(64), కిషోర్ కుమార్(41) ఇటీవల దీపావళి పండగకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేడ్కర్ కూడలి వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈ లోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనేది తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

# ప్రమాద ఘటనపై మోహన్‌బాబు దిగ్భ్రాంతి

**హైదరాబాద్,అక్టోబర్24(జై భీమ్ న్యూస్) :**

కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంపై నటుడు మంచు మోహన్‌బాబు విచారం వ్యక్తం చేశారు. ఇది మాటలకు అందని విషాదమని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో 19 మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. తాజాగా ఈ ఘటనపై సినీ ప్రముఖులు విచారం వ్యక్తంచేస్తున్నారు. మోహన్‌బాబు ఈ మేరకు ట్వీట్ చేశారు. 'హైదరాబాద్–బెంగళూరు హైవేపై జరిగిన బస్సు దుర్ఘటన గురించి విని చాలా బాధపడ్డాను. క్షణాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇది మాటలకందని విషాదం. కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా' అని మోహన్‌బాబు ట్వీట్‌లో పేర్కొన్నారు. 'బస్సు ప్రమాద ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం'

# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

### మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ

ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.





# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లీకొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.


# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.




# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.




# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.